# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

మంగళవారం, హైదరాబాద్ 08.07.2025 | 24 క్యారెట్లు 9,829.00 | కిలో వెండి 1,20,000 | 29 °C | సంపుటి:3 | సంచిక:190

www.vishalabharati.com


## ఇచ్చారులే బోడి శాఖలు..
# మంత్రి అసంతృప్తి రాగం

- మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ఓ మంత్రి అసంతృప్తి
- పని రాని శాఖలను తనకు ఎందుకు కేటాయించారని వ్యాఖ్య
- కరీంనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన మంత్రి
- ప్రాముఖ్యత కలిగిన శాఖలు ఇవ్వలేదని డైరెక్టుగా చెప్పేశారు



2లో



## 'కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు'

- కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం
- కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్
- ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను సహించేది లేదని హెచ్చరించారు
- కేసీఆర్ కుటుంబం తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలి
- కేసీఆర్ గుండాయిజం తెలంగాణలో నడవదు
- కాంగ్రెస్ ఎంఐఎంతో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
కేటీఆర్ స్థాయి నా కుమారుడి కంటే తక్కువ అంటూ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా వేడివల్లి మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు ఖరీదైన దుస్తులు ధరించినందుకు బీఆర్ఎస్ పార్టీ విమర్శించడంపై ఆయన తీవ్రంగా స్పందించారు. 'నా కొడుకు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీఆర్ ఓర్వలేకపోయాడు. కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు. అదే అతని స్థాయి' అని మండిపడ్డారు. తమ పిల్లలు ఎవరూ ఖరీదైన దుస్తులు వేసుకోకూడదా.. బిచ్చగాళ్లలా తిరగాలా అంటూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్న

మిగతా 2 లో



## వచ్చే ఎన్నికల్లో మహిళలకు 60 సీట్లు:
# సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణ ముఖ్యమంత్రి కీలక ప్రకటన

- వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు
- పెరడులో రెండు మొక్కలు నాటాలని పిలుపు
- ప్రత్యేక చొరవ తీసుకొని 60 సీట్లు మహిళలకు
- అటవీ శాఖ ఆధ్వర్యంలో 18 కోట్ల మొక్కలు నాటాలి
- అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని
- డ్వాక్రా సంఘాల్లో చేరండి లక్షాధికారులు అవ్వండి

తెలంగాణ ముఖ్యమంత్రి కీలక ప్రకటన చేశారు. రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ వర్సిటీలో జరిగిన వన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. అక్కడి బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్క నాటిన ఆయన ప్రతి మహిళ కూడా ఇంట్లో పెరడులో రెండు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. మీ రాజకీయ జీవితాన్ని మొక్కలు నాటడంతో ప్రారంభించాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో సీట్లు పెరగబోతున్నాయని మహిళకు 50కు పైగా సీట్లు వస్తాయని తెలిపారు. తాను మాత్రం ప్రత్యేక చొరవ తీసుకొని 60 సీట్లు మహిళలకు ఇప్పించి గెలిపిస్తానని చెప్పుకొచ్చారు.

- విశాలభారతి, స్టేట్ బ్యూరో

మిగతా 2 లో





సీఎం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాతలు పెట్టాలి:
# కేటీఆర్

- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సీఎంపై విమర్శలు
- సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారు
- ఇలాంటి ముఖ్యమంత్రిని ఎన్నడూ చూడలేదు
- ఇది కోతల ప్రభుత్వమంటూ అభివర్ణించారు
- పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.
గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు.
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్

మిగతా 2 లో

## లోకేష్ సాయం
# కేసీఆర్ కోరారా..?

2లో రాజకీయాల్లో కీలకంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక





- స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో సీఎం కీలక నిర్ణయం
- ఉమ్మడి 10 జిల్లాలకు ఇన్‌ఛార్జిలను నియమిస్తూ ఉత్తర్వులు
- పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఒక్కో జిల్లాకు ఒక్కో సీనియర్ కాంగ్రెస్ నేత
- గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు
- జగ్గారెడ్డి-హైదరాబాద్, అద్దంకి దయాకర్-కరీంనగర్

## ఉమ్మడి జిల్లాల టి కాంగ్రెస్
# ఇన్ ఇంచార్జ్‌లు నియామకం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**
తెలంగాణలోని ఉమ్మడి 10 జిల్లాలకు ఇన్‌ఛార్జిలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాల వారీగా పార్టీ బలోపేతమే లక్ష్యంగా ఒక్కో జిల్లాకు ఒక్కో సీనియర్ కాంగ్రెస్ నేతను నియమించింది. ఈ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి విధివిధానాలను రూపొందించనున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీని మరింత బలోపేతం చేసే

మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

vishalabharathi Telugu Daily

మంగళవారం
08.07.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com




## సీఎం రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాతలు పెట్టాలి: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు.

పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో అరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు

# వచ్చే ఎన్నికల్లో మహిళలకు
# ౬౦ సీట్లు: సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

**18 కోట్ల మొక్కల నాటడమే లక్ష్యం..**

మొక్కలు నాటి వనాలు ఏర్పాటు చేసినప్పుడే అభివృద్ధికి విలువ ఉంటుందన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అందుకే తెలంగాణను పచ్చని వానాలకు కేరాఫ్ అడ్రస్‌కుగా చేసేందుకు 18 కోట్ల మొక్కలు నాటే యజ్ఞం చేపట్టామన్నారు. "వనమహోత్సవం మంచి కార్యక్రమం, మనం చెట్టును కాపాడితే చెట్టు మనల్ని కాపాడుతుంది. వనమే మనం మనమే వనం అన్నారు పెద్దలు. వనం పెంచినప్పుడే అభివృద్ధి పథం వైపు నడుస్తాం. అందుకే ఇవాళ అటవీ శాఖ ఆధ్వర్యంలో 18 కోట్ల మొక్కలు నాటాలని బృహత్తర కార్యక్రమం తీసుకున్నారు.

**అమ్మ తలచుకుంటే తెలంగామ హరితవనం అవుతుంది..**

అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారని రేవంత్ గుర్తు చేశారు. అదే తల్లులు రెండేసి మొక్కలు నాటితే కచ్చితంగా తెలంగాణ హరితవనంగా మారుతుందని ఆకాంక్షించారు. "మహిళలు, విద్యార్థులు, అధికారులు, మంత్రులు అందరూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగమయ్యారు. అయితే నేను ప్రత్యేకంగా మా అక్కల్ని చెల్లెళ్లను విజ్ఞప్తి చేస్తున్నాను. పెరుడులో రెండు చెట్లు పెంచితే ఎంతో అద్భుతంగా ఉంటుంది. అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని ప్రధానమంత్రి అన్నారు. అదే తల్లి కూడా రెండు మొక్కలు నాటి పెంచితే తెలంగాణ మొత్తం హరితవనం అవుతుంది. ఆకుపచ్చ తెలంగాణగా మారుతుంది. అమ్మ పర్యవేక్షణలో ఏం చేసినా రక్షణ ఉంటుంది."

**మహిళలకు కీలక బాధ్యతలు అప్పగింత..**

మహిళలకు ఎలాంటి బాధ్యతలు అప్పగించా విజయం వరిస్తుందని అన్నారు రేవంత్ రెడ్డి. అందుకే ప్రజాపాలనలో అన్నీ మహిళల కేంద్రంగానే చేపడుతున్నట్లు తెలిపారు. వ్యాపారాల్లో కూడా మహిళలను భాగస్వాములను చేస్తున్నామని తెలిపారు. " అమ్మ ఆదర్శ పాఠశాల పేరు మీద గ్రామాల్లో పాఠశాలల నిర్వహణ బాధ్యత ఆడబిడ్డలకు అప్పగించాం. విద్యార్థుల



అటిండెన్స్ ఉపాధ్యాయులు తీసుకుంటే గురువుల వచ్చారో లేదో మహిళలు చూస్తున్నారు. ఒకప్పుడు సోలార్ వ్యాపారం పెట్టాలంటే అదానీల వైపు చూడాల్సి వచ్చేది. ఇప్పుడు వాటిని స్వయం సహాయక సంఘాలకు ఇచ్చాం. ఇవాళ ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం చేస్తున్నారు. అమ్మవారి ఇంటికి వెళ్లాలన్నా అమ్మవారిని దర్శించుకోవాలన్నా కుమారుడికో భర్తకో డబ్బులు అడగాల్సి వచ్చేది. ఇప్పుడు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. ఇలా ప్రయాణం చేయడమే కాదు... ఆడబిడ్డలే ఆర్టీకి కిరాయి బస్‌లు ఇస్తున్నారు."

**ఇందిరా మహిళా శక్తి కేంద్రం చూసి రండి..**

హైటెక్ సిటీ అంటే విప్రో, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు గుర్తుకు వస్తాయన్నారు రేవంత్ రెడ్డి. కానీ హైటెక్ సిటీకి మించేలా మహిళలకు భారీ స్థలం కేటాయించి వ్యాపారాభివృద్ధికి తోడ్పాటు అందించామన్నారు. మడు ఎకరాల స్థలం ఇచ్చి రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉత్పత్తి చేసే ఉత్పత్తులను అమ్మేందుకు అవకాశం కల్పించామన్నారు. " ఇవాళ హైటెక్ సిటీ అంటే విప్రో . మైక్రోసాఫ్ గుర్తుకు వస్తాయి. కానీ అక్కలకు మూడున్నర ఎకరాలలో స్థలాన్ని ఇందిరా మహిళా శక్తి పేరుతో అప్పగించాం. అక్కడ వారి తయారు చేసిన ఉత్పత్తులు అమ్ముకోవచ్చు. ఎందుకో మీడియా దీనిపై దృష్టి పెట్టడం లేదు. మొన్న నిర్వహించిన భారత్ సమ్మిట్‌కు వచ్చిన ప్రపంచ స్థాయి ప్రతినిధులు అక్కడకు వెళ్లారు. మిస్ వరల్డ్ పోటీలకు వచ్చిన వారంతా ఆ ప్రాంతాన్ని సందర్శించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారని అభినందించారు."

**సీఎం తినే బియ్యం మహిళలకు ఇస్తున్నాం..**

ఆత్మగౌరవంతో బతికేందుకు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు రేవంత్. గత పదేళ్లు మహిళల గురించి పట్టించుకున్న వారు లేరని వాపోయారు. "ఆడబిడ్డలకు సన్నబియ్యం ఇస్తున్నాం. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు ఏ బియ్యం తింటున్నారో అవే ఇస్తున్నాం. ఆడబిడ్డలను మేలు జరగాలని ఆత్మగౌరవంతో బతకాలని కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాం. పదేళ్లు ఏనాడు ఆడబిడ్డలను పట్టించుకోలేదు. ఐదేళ్లు మంత్రివర్గంలో వారికి స్థానమే లేదు. ఈ మీటింగ్‌లో ఆడబిడ్డలు కూర్చొని ఉంటే మగవారు నిలబడే ఉన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఇలానే ఉంటుంది."

**రిజర్వేషన్లు వస్తున్నాయి రెడీగా ఉండండి..**

వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా 60మంది మహిళలు అసెంబ్లీలో కూర్చుంటారని రేవంత్ తెలిపారు. అందుకు తగ్గట్టుగా మహిళలు నాయకులుగా ఎదగాలని అన్నారు. ఇంట్లో రెండు మొక్కలు నాటి రాజకీయ నాయకులుగా ఎదిగే కార్యచరణకు శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. "

**డ్వాక్రా సంఘాల్లో చేరండీ లక్షాధికారులు అవ్వండి..**

రాష్ట్రంలో మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టు తెలిపారు రేవంత్ రెడ్డి. దీనికి మహిళా సంఘాలను ప్రోత్సహిస్తున్నామని వెల్లడించారు. రాష్ట్రంలో 65 లక్షల మహిళా సంఘాలు ఉన్నాయని వీటిని కోటికి పెంచాలని సూచించారు. వారికి ప్రభుత్వం నుంచి ప్రత్యేక రాయితీలు ఇచ్చి కోటీశ్వరులను చేస్తామన్నారు రేవంత్. "స్వయం సహాయక సంఘాలు 65 లక్షళ మంది ఉన్నారు. దీన్ని కోటికి పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాం. గతంలో 18 ఏళ్ల పైబడి 60 ఏళ్ల లోపు ఉన్న వాళ్లకే ఈ సంఘాల్లో చేరే అవకాశం ఉండేది. ఇప్పుడు ఆ వయసును 17 ఏళ్లకు తగ్గించాం. 17ఏళ్లకుపైబడిన వాళ్లు ఎవరైనా మహిళలు ఈ సంఘాల్లో చేరొచ్చు. పట్టణ ప్రాంతాల్లో మహిళా సంఘాలు తక్కువగా ఉన్నాయి. తెలిసిన వారందర్నీ సంఘాల్లో చేర్చాలని రిక్వస్ట్ చేస్తున్నాను."

ఇందిరమ్మ ఇచ్చిన రిజర్వేషన్లు ఫలితంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు చోటు లభించింది. చాలా మంది నాయకులుగా ఎదిగేందుకు దారి దొరికింది. ఇప్పుడు తొందరలో ఎమ్మెల్యేలకు రిజర్వేషన్లు రాబోతున్నాయి. 153 సీట్లలో చట్టప్రకారం 50కిపైగా సీట్లు మహిళలకు వస్తాయి. నేను ప్రత్యేక చొరవ తీసుకొని 60 సీట్లు ఆడబిడ్డలకు ఇప్పిస్తాను. మంచి పేరు తెచ్చుకోండి. ఎమ్మెల్యే సీటు ఇచ్చి గెలిపించే బాధ్యత నేను తీసుకుంటా. ఇల్లు నడిపిన వాళ్లు ప్రభుత్వాలు బాగా నడుపుతారు. చెట్లు నాటడంతోనే ఈ ప్రక్రియను మొదలు పెట్టండి. రెండు చెట్లైనా నాటండి. అని పిలుపునిచ్చారు.

## లోకేష్ సాయం కేసీఆర్ కోరారా..?

- రాజకీయాల్లో కీలకంగా జూబ్లీహిల్స్ ఉపఎన్నిక
- మూడు ప్రధాన పార్టీలు గెలుపు కోసం వ్యూహాలు
- గెలిచిన వారికి ప్రజామోదం లభిస్తోందన్న ప్రచారం
- గెలవాలన్న పట్టుదలగా అన్ని పార్టీలు
- మాగంటి గోపీనాథ్ మొదట టీడీపీ తరపున గెలిచారు
- తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు
- – టీడీపీ మద్దుత కోసం కేసీఆర్ ప్రయత్నించారని ఆరోపణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అత్యంత కీలకంగా మారింది. మూడు ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ గెలుపు కోసం అన్ని రకాల వ్యూహాలను అమలు చేస్తున్నాయి. మూడు పార్టీలకూ ఉపఎన్నిక అత్యంత కీలకమే. ఎవరు గెలిస్తే వారికి ప్రజామోదం లభిస్తోందన్న ప్రచారం జరుగుతోంది. అందుకే ఆరు నూరైనా జూబ్లిహిల్స్‌లో గెలవాలన్న పట్టుదలగా అన్ని పార్టీలు ఉన్నాయి.

బీఆర్ఎస్ పార్టీకి జూబ్లిహిల్స్ ఉపఎన్నిక అత్యంత ప్రతిష్టాత్మకం. ఇది ఆ పార్టీకి సిట్టింగ్ సీటు. ఇప్పటికే సిట్టింగ్ సీటు కంటోన్మెంట్ ను ఆ పార్టీ కోల్పోయింది. ఇప్పుడు జూబిహిల్స్ కోల్పోతే .. ఇప్పటికే ఆ పార్టీ పరిస్థితి డెడ్ అయిందని అది మరోసారి నిరూపితం అయిందని కాంగ్రెస్ నేతలు ఎగతాళి చేయడం ప్రారంభిస్తారు. అందుకే జూబ్లిహిల్స్ ఉపఎన్నికను బీఆర్ఎస్ ప్రెసిడెంట్ కేసీఆర్ సీరియస్ గా తీసుకున్నారు.

మాగంటి గోపీనాథ్ మొదట తెలుగుదేశం పార్టీ తరపున గెలిచారు. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి టీడీపీలో ఉన్న ఆయన.. 2014లో పోటీ చేసే అవకాశాన్ని పొందారు. విజయం సాధించారు. ఆ తర్వాత మారిన రాజకీయ పరిణామాల్లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మరో రెండు సార్లు గెలిచారు. అయితే ఈ రెండు సార్లు గెలుపులో ఆయనకు టీడీపీ సానుభూతిపరుల సపోర్టు బాగా ఉపయోగపడింది. అయితే మజ్లిస్ పార్టీ మద్దతు కూడా ఉపయోగపడింది. మాగంటి గోపీనాథ్ కోసం.. టీడీపీ సానుభూతిపరులు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ఉంటారని. ఈ సారి ఎవరు అభ్యర్థి అయినా బీఆర్ఎస్ కు ఓటు వేయరన్న ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో మజ్లిస్ పార్టీ కూడా బీఆర్ఎస్ పార్టీకి దూరం అయింది.

ఈ క్రమంలో టీడీపీ మద్దుత కోసం కేసీఆర్ ప్రయత్నించారని కాంగ్రెస్ నేత సామ రామ్మోహన్ రెడ్డి ఆరోపణలు చేశారు. ఓ ప్రైవేటు కార్యక్రమంలో లోకేష్ హాజరయినప్పుడు.. కేటీఆర్ కూడా వెళ్లారని.. అక్కడ అర గంట సేపు చర్చలు జరిపారని అంటున్నారు. మొత్తం రెండు సార్లు సమావేశం జరిగిందని అంటున్నారు. మాగంటి గోపీనాథ్ కుటంబసభ్యులకే టిక్కెట్ ఇస్తామని.. టీడీపీ తరపున సహకరించాలని కోరినట్లుగా చెబుతున్నారు.

అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ వర్గాల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఖండించడం కూడా చేయలేదు. ఈ అంశంపై స్పందిస్తే ఇంకా ఎక్కువ ప్రచారం జరుగుతుందన్న ఉద్దేశంతో సైలెంట్ గా ఉన్నారని అంటున్నారు. అయితే అంతర్గతంగా మాత్రం.. జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో టీడీపీ ప్రభావం ఏమి ఉంటుందని ప్రశ్నిస్తున్నారు. టీడీపీకి ఎంత మద్దతు ఉంటుదో వైసీపీకీ అంతే ఉంటుందని తమ పార్టీకి ఎప్పుడూ వైసీపీ మద్దతుగానే ఉంటుందని గుర్తు చేస్తున్నారు. లోకేష్ ను మద్దతు అడిగే పరిస్థితి రాదని చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీ వర్గాలు కూడా ఇంకా స్పందించలేదు.

## 'కేసీఆర్ కొడుకు నా కుమారుడితో కొట్లాడుతాడు'

(మొదటి పేజీ తరువాయి)

వారిపై రెచ్చిపోయారు. 'మా పిల్లలు ఒక ఖరీదైన షర్ట్ వేసుకుంటే, బండి సంజయ్ వేల కోట్లు సంపాదించాడని ట్రోల్ చేస్తారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

తాను ఇప్పుడిప్పుడే ఒక ఇల్లు కొన్నానని.. బీఆర్ఎస్, ముఖ్యంగా కేసీఆర్ కుటుంబం తనపై చేస్తున్న ఆరోపణలను రుజువు చేయాలని బండి సంజయ్ సవాల్ విసిరారు. 'కేసీఆర్ కొడుకును, అతని కుటుంబాన్ని సవాల్ చేస్తున్నా. మీ కుటుంబం అంతా రండి. మా కుటుంబంతో సహా వస్తాం. ఏ గుడికైనా పోదాం, బినామీలతో సహా ఆస్తులపై ప్రమాణం చేద్దాం' అని ఆయన కేటీఆర్‌కు నేరుగా సవాల్ విసిరారు.

కేసీఆర్ గుండాయిజం తెలంగాణలో నడవదని, నడవనివ్వమని బండి సంజయ్ తీవ్రంగా హెచ్చరించారు. ఇటీవల ఏబీఎన్ ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేయబోతున్నట్లు వచ్చిన వార్తలపై ఆయన స్పందించారు. 'ఏబీఎన్ మీద దాడి చేస్తామని బాహాటంగా చెబుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం మీనవేషాలు లెక్కిస్తుండటం సిగ్గుచేటు. తెలంగాణలో ఇకపై ఏ మీడియాపైన దాడి జరిగినా దానికి ప్రతిదాడి తప్పదు' అని బండి సంజయ్ వార్నింగ్ ఇచ్చారు. తెలంగాణ సమాజం ఇలాంటి ఊకదంపుడు హెచ్చరికలకు, దాడులకు భయపడదని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి, మీడియాకు అండగా నిలబడటానికి బీజేపీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన తెలియజేశారు.

బండి సంజయ్ ఈ సందర్భంగా.. కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో కలిసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తోందని ఆయన ఘాటుగా విమర్శించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఓవైసీకి చెందిన కళాశాల జోలికి వెళ్లబోమని ట్వీట్ చేయడంపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఆ



అధికారి నిర్ణయం సొంతమా లేక ప్రభుత్వ నిర్ణయమా..? కాంగ్రెస్ పార్టీ ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలి' అని ఆయన డిమాండ్ చేశారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లోని అనేక మంది పేదల ఇళ్లు, గుడిసెలు కూల్చివేసినప్పుడు గుర్తురాని మానవత్వం, ఇప్పుడు ఓవైసీకి చెందిన కళాశాల విషయంలో ఎందుకు గుర్తుకు వచ్చిందంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ నీతికి నిదర్శనమని బండి సంజయ్ పరోక్షంగా ఆరోపించారు. ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరిస్తూ.. మరొక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ పాలనా తీరును ప్రశ్నిస్తోందని ఆయన అన్నారు.

ప్రజా ప్రయోజనాలను పక్కన పెట్టి, కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని బండి సంజయ్ ఆరోపించారు. పేదల ఇళ్లను కూల్చివేసేటప్పుడు మానవతా దృక్పథం చూపని ప్రభుత్వం, ఒక నిర్దిష్ట వర్గానికి చెందిన వారి విషయంలో మాత్రం ఎందుకు సున్నితంగా వ్యవహరిస్తోందని ఆయన ప్రశ్నించారు. ఈ రకమైన రాజకీయాలు సమాజంలో అసమానతలకు దారితీస్తాయని, ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజలు ఈ ద్వంద్వ వైఖరిని గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో దీనికి తగిన గుణపాఠం చెబుతారని బండి సంజయ్ అన్నారు. బీజేపీ ఎప్పుడూ ప్రజా సమస్యల పక్షాన నిలబడుతుందని, ఎలాంటి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడదని ఆయన స్పష్టం చేశారు.



## అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలి

**చౌటుప్పల్, విశాలభారతి:**

పట్టణ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ శాఖ అధ్యక్షులు కదారి కల్పన యాదవ్ ఆధ్వర్యంలో చౌటుప్పల పుర పరిధిలోని వలిగొండ కు వెళ్లే రోడ్డులో సర్వేనెంబర్: 176 లో బఫర్ జోన్ సంబంధించి నాలా స్థలం ఆక్రమించుకుని అక్రమ నిర్మాణాలు చేపట్టారని వాటిపై విచారణ జరిపి వెంటనే తొలగించాలని చౌటుప్పల్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.తదనంతరం వారు మాట్లాడుతూ ఇట్టి నిర్మాణనికి ఎన్ ఓసికి సంబంధించిన పవర్ ఎవరు ఇచ్చారు.పర్మిషన్ ఏ విధంగా వచ్చింది.గతంలో ఈ యొక్క స్థలంలో నిర్మాణాలను జిల్లా కలెక్టర్ తొలగించినారు.నేడు నాటి కలెక్టర్ మరియు పురపాలక పాలకవర్గం లేని సమయంలో రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారు.వీటిపై వెంటనే విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను తొలగించి,ఈ యొక్క స్థలం మరియు నాలాకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దూడల భిక్షం గౌడ్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి, కాసుల వెంకటేశం,ముత్యాల భూపాల్ రెడ్డి,వనం ధనంజయ,ఉప్మాగుల నాగరాజు, వంగాల రమాకాంత్, వరగంటి భాను ప్రకాష్,చెన్నగోని శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చారులే బోడి శాఖలు..
# మంత్రి అసంతృప్తి రాగం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ఓ మంత్రి తనకు సరైన శాఖలు కేటాయించలేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. దేనికి పని రాని శాఖలను తనకు అప్పగించడం చూస్తుంటే ఇది అదృష్టమో లేక దురదృష్టమో అర్థం కావడం లేదన్నారు. పదేళ్లుగా అంటే బీఆర్ఎస్ హయాం నుంచి గందరగోళంగా ఉన్న శాఖలను తనకు కేటాయిస్తే వాటిలో అవకతవకలు చూడాలా లేక కొత్తగా పని మొదలుపెట్టాలో అర్థం కావడం లేదని అసహనం వ్యక్తం చేశారు. సదరు మంత్రి ఇదేదో తోటి మంత్రుల దగ్గరో లేక తన సన్నిహితుల దగ్గరో అనలేదు. కరీంనగర్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి అటెండ్ అయిన సమయంలో వేదికపైనే తన మనసులో మాట బయటపెట్టేశారు మక్తల్ ఎమ్మెల్యే, మంత్రి వాకిటి శ్రీహరి. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదవులు రావడమే గొప్ప అని జనం అనుకుంటుంటే.. అలాంటిది మంత్రివర్గ విస్తరణలో భారీగా పోటీ ఉన్నప్పటికి వాకిటి శ్రీహరికి క్యాబినెట్ హోదా కల్పించింది పార్టీ హైకమాండ్. పదవి వచ్చి పట్టుమని రెండు నెలలు కూడా గడవక ముందే మంత్రి ఈవిధంగా శాఖాపరమైన అసంతృప్తిని వెళ్లబుచ్చడంపై పార్టీలో బయట చర్చ జరుగుతోంది.

**నాకేం నచ్చలే...**

తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడి సుమారు ఏడాదిన్న పూర్తైంది. అయితే రేవంత్ రెడ్డి క్యాబినెట్‌ను సగం కొత్త, సగం పాతవాళ్లతో భర్తీ చేసింది అధిష్టానం. అయితే మరికొన్ని మంత్రి పదవులు భర్తీ చేయాల్సి ఉండగా వెనుకబడిన తరగతుల వారికి ప్రాధాన్యతనిస్తూ ముగ్గుర్ని మంత్రుల్ని చేసింది హైకమాండ్. ఇందులో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఒకరు. అయితే ఈయనకు మంత్రి పదవి వస్తుందని ఎవరూ ఊహించలేదు. కాని అనూహ్యంగా పదవి వచ్చింది. పశుసంవర్ధక, క్రీడలు, యువజన సర్వీసుల శాఖను ఆయనకు అప్పగించారు. అయితే ఈ శాఖలేవి సరైనవి కావంటున్నారు మంత్రి శ్రీహరి. పదేళ్లుగా గందరగోళంగా ఉన్న శాఖలను తనకు ఇచ్చారని కరీంనగర్ లో అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఐదు ఆగమాగమే..**

క్రీడలు , యువజన సర్వీసుల శాఖ ఇస్తే ఏం చేసుకోవాలి అని.. పశుసంవర్ధక శాఖ గందరగోళంగా ఉందన్నారు. ఇవే కాదు తనకు కేటాయించిన 5 శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయని తన వేదనను చెప్పుకున్నారు. గందరగోళంగా ఉన్న శాఖలను గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నాను అని చెబుతూనే ప్రాముఖ్యత కలిగిన శాఖలు ఇవ్వలేదని డైరెక్టుగా చెప్పేశారు.

**ఇంతటితో ఆగితే ఓకే..**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని ముక్తల్ నియోజకవర్గం వాకిటి శ్రీహరి ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఈ జిల్లాలో శ్రీహరి కాకుండా సీఎం రేవంత్ రెడ్డితో పాటు జూపల్లి కృష్ణారావు కూడా ఉన్నారు. అయితే సీఎం జిల్లా వాడు కావడం, బీసీ సామాజికవర్గం తోడవడం, తొలి నుంచి కాంగ్రెస్ నేతగా ఉండటం వంటి అంశాలు వాకిటి శ్రీహరికి మంత్రి పదవి వచ్చేలా చేశాయి. కాని ఆయన వీటీని పట్టించుకోకుండా ఇచ్చిన శాఖలే సరిగా లేవని చెప్పడంపై కాంగ్రెస్ పార్టీలో పదవులు రాని నేతలు, రేసులో ఉండి కూడా వడపోతకు గురైన నాయకులకు బాగా కోపం తెప్పిస్తున్నాయని టాక్. అయితే ఇది ఇంతటితో ఆగుతుందా లేక రచ్చ రచ్చ అవుతుందో చూడాలి.

## ఉమ్మడి జిల్లాల టీ కాంగ్రెస్ ఇన్ ఇంచార్జ్‌లు నియామకం

(మొదటి పేజీ తరువాయి)

దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రంలోని 10 ఉమ్మడి జిల్లాలకు ఇన్‌ఛార్జిలను నియమించింది. పార్టీ సంస్థాగత నిర్మాణమే లక్ష్యంగా ఒక్కో జిల్లాకు సీనియర్ నేతను కేటాయించింది. జిల్లాల వారీగా ఇన్‌ఛార్జిల వివరాలు పరిశీలిస్తే.. జగ్గారెడ్డి–హైదరాబాద్, అద్దంకి దయాకర్–కరీంనగర్, పొన్నం ప్రభాకర్– మెదక్, అడ్లూరి లక్ష్మణ్–వరంగల్, సంపత్ కుమార్ – నల్గొండ, కుసుమ కుమార్ – మహబూబ్ నగర్ కు ఇన్‌ఛార్జిలుగా కాంగ్రెస్ హైకమాండ్ నియమించింది.

**ఉమ్మడి 10 జిల్లాలకు ఇన్‌చార్జిలను నియమించిన కాంగ్రెస్ పార్టీ**

| | | |
|---|---|---|
| వంశీ చంద్ రెడ్డి - ఖమ్మం | అనిల్ యాదవ్ - ఆదిలాబాద్ | వంశీ చంద్ రెడ్డి - ఖమ్మం |
| సంపత్ కుమార్ - నల్గొండ | అద్దంకి దయాకర్ - కరీంనగర్ | సంపత్ కుమార్ - నల్గొండ |
| అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్ | పొన్నం ప్రభాకర్ - మెదక్ | కుసుమకుమార్ - మహబూబ్ నగర్ |
| పొన్నం ప్రభాకర్ - మెదక్ | అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్ | అనిల్ యాదవ్ - ఆదిలాబాద్ |
| జగ్గారెడ్డి - హైదరాబాద్ | అద్దంకిదయాకర్ - కరీంనగర్ | అజ్మత్ హుస్సేన్ - నిజామాబాద్ |
| కుసుమకుమార్ - మహబూబ్ నగర్ | జగ్గారెడ్డి - హైదరాబాద్ | శివసేనా రెడ్డి - రంగారెడ్డి |

## అనాధలకు ఉచిత హిమోగ్లోబిన్ పరీక్ష శిబిరం

**చౌటుప్పల్, విశాలభారతి:**




పట్టణ కేంద్రంలోని అమ్మ నాన్న అనాధాశ్రమంలో సోమవారం శ్రీ రామానుజ చారిటబుల్ ట్రస్ట్, జనహిత సేవా ట్రస్ట్ మరియు భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ పరీక్షా శిబిరం నిర్వహించారు. ఆశ్రమంలో ఉంటున్న వారిలో 300 మందికి రక్తంలో హిమోగ్లోబిన్ పరీక్షించారు. రక్తహీనత ఉన్నవారిని గుర్తించి ఐరన్,ఫోలిక్ యాసిడ్ టాబ్లెట్లను ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు గట్టు శంకర్ భారత్ వికాస్ వరిషత్ సేవలను అభినందించారు.డాక్టర్ ధనుంజయ్,బివిపి కొమురం భీమ్ శాఖ,చౌటుప్పల్ అధ్యక్షుడు చీకూరి వెంకటేశం,సంస్కార్ కన్వీనర్ చినుకని యువరాజు, జనహిత క్యాంపు కోఆర్డినేటర్ బి నర్సింగ్ రావు,వాలంటీర్లు కల్పనా దత్త,రాజేశ్వరి,స్నేహ,రోహన్ పాల్గొన్నారు.

## ఎంఆర్ పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండలం సింగరాజుపల్లిలో ఎంఆర్ పిఎస్ వ్యవస్థాపకులు, పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 31 ఆవిర్భావ దినత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంఆర్ పిఎస్ అధ్యక్షులు మేడ క్రాంతి కళ్యాణ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేసి సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్ఆర్ పిఎస్ వ్యవస్థ ఏర్పాటు అయినప్పటి నుండి మన సంఘం ఎంతో అభివృద్ధి మన జీవనోపాధి కి ఎంతో తోడ్పడింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొంగరి. రాములు మాదిగ, రాష్ట్ర మహాజన గళం వ్యవస్థాపక అధ్యక్షుడు మేడ సురేష్, మహాజన, గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొండ మల్లా రెడ్డి, తాళ్ళపల్లి వేణు, ప్రసాద్, సంతోష్, సాయిరాం, మారయ్య, జీవన్ సాయి మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## చందర్ రావుకు అరుదైన గౌరవం




**మణుగూరు, విశాలభారతి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబం కీర్తిశేషులు పంతగాని చిన్న వెంకటి, సమ్మక్క దంపతుల చిన్న కుమారుడైన డాక్టర్ పంతగాని చందర్ రావు సోమవారం నాడు కాకతీయ యూనివర్సిటీ లో జరిగిన 23వ స్నాతకోత్సవంలో భాగంగా విశ్వవిద్యాలయ చాన్సర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మ మరియు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సర్ కె ప్రతాపరెడ్డి చేతుల మీదుగా స్నాతకోత్సవ పట్టాను అందుకున్నారు. కాకతీయ యూనివర్సిటీలోని ఫిజిక్స్ విభాగంలో తాను జరిపిన పరిశోధనలకు గాను ఈ పట్టాను ఇచ్చినట్లు విశ్వవిద్యాలయ అధికారులు తెలిపారు. దుగినేపల్లి మారుమూల గ్రామం నుండి సాధించిన ఈ ఘనతకు గుర్తింపుగా గ్రామ ప్రజలు విశ్వవిద్యాలయ అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు, పలువురు చంద్రరావును అభినందించారు.

# ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**మణుగూరు, విశాలభారతి:**
దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానమును సిటీగా పాత పూర్వ వైభవంగా తేవడానికి భూ సమస్య ఉండుటవలన దేవస్థానం అభివృద్ధి చేయడానికి జాప్యం జరిగిందని, దేవాలయం మాడవీధుల చుట్టూ ఉన్న ఇంటి యజమానులు సమ్మతించటంతో కావలసిన నిధుల కోసం సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే నిధులు విడుదల చేయడంతో మాడవీధుల విస్తరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార మరియు చేనేత జౌళి శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.
సోమవారం నాడు ఆయన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి చేయడానికి భూ సేకరణ కోసం ఎన్నో సంవత్సరాల నుండి నివాసం ఉంటున్న మాడ వీధుల ఇంటి యజమానులను ఒప్పించడానికి రెవెన్యూ యంత్రాంగం అహర్నిశలు శ్రమించి ఎంతో కృషి చేసిందని అన్నారు. అందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, దేవస్థానం అభివృద్ధి నిధుల కోసం ఖమ్మం జిల్లాకు చెందిన తెలంగాణ మంత్రివర్యులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నియోజకవర్గ శాసనసభ్యులు అందరం కలిసి మంత్రుల దృష్టికి తీసుకొని పోయి వారి ద్వారా సీఎం దృష్టికి తీసుకుపోగా వెంటనే భద్రాచలం దేవస్థానం అభివృద్ధి కొరకు మొదటి విడతగా 33 కోట్ల రూపాయలు విడుదల చేశారని, ఇంకా నాలుగు కుటుంబాలు మిగిలిపోయాయని ,వారికి కూడా నిధులు ఇప్పించి మాడవీధుల విస్తరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో చేసి దానికి సంబంధించిన ఫైలును సీఎం దృష్టికి తీసుకొని పోయి, దేవదాయ శాఖ ఆగమ పండితుల ప్రకారము దేవస్థానం అభివృద్ధికి పనులు ప్రారంభిస్తామని అన్నారు. దేవస్థానం అభివృద్ధికి మాడవీధుల విస్తరణ చేయడానికి అక్కడ నివాసం ఉంటున్న కుటుంబాలను జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఆర్డీవో, తాసిల్దార్ సమిష్టిగా కుటుంబాల వారిని ఒప్పించి దేవస్థానం అభివృద్ధికి సహకరించారని అందుకు ఆ కుటుంబాల వారికి ధన్యవాదాలు తెలుపుతూ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ కు నష్టం జరగకుండా మాడవీధులలో నివాసం ఉన్న కుటుంబాలకు మంచి జరిగేలా వారికి ఇండ్లు ఇప్పిస్తామని, జీవనోపాధి కొరకు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేసుకోవడానికి అవకాశం కల్పించాలని మాడవీధుల యజమానులు కోరినట్లు తన దృష్టికి వచ్చిందని, తప్పకుండా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి నా తరఫున ప్రయత్నాలు చేస్తానని, దేవస్థానం అభివృద్ధికి సహకరించిన ఆ కుటుంబాల వారికి జీవనోపాధి కల్పించడానికి తప్పనిసరిగా ప్రయత్నిస్తానని అన్నారు.
భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ సెంటర్ నుండి చర్ల రోడ్డు వరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులతో కోటి 15 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్, డివైడర్లు నిర్మాణం చేపట్టే శిలాఫలకాన్ని ఆయన శంకుస్థాపన చేసి, దేవస్థానం మాడవీధుల విస్తరణ పనులను పరిశీలించి మాడవీధుల పక్కన ఉన్న హోటల్లో జిల్లా అధికారులతో కలిసి టీ తాగుతూ కాసేపు సేద తీరారు.
ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ బి పాటిల్, ఐటీడీఏ పీవో బి రాహుల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, శిక్షణ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఆర్డీవో దామోదర్ రావు, భద్రాచలం తాసిల్దార్ జగదీష్ ప్రసాద్, పంచాయతీరాజ్ ఈ ఈ సత్యనారాయణ, డి ఈ ఇర్ఫాన్, ఏఈ శ్రీరామ్, మిషన్ భగీరథ ఏఈఈ రాజారావు, జి పి ఈవో శ్రీనివాస్ మరియు ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసిన గౌరెల్లి గ్రామ ప్రజలు



**తాసిల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం అందజేత**
**ఇల్లు లేని పేద మధ్యతరగతి ప్రజలకు అండగా నిలబడాలని తాసిల్దారును కోరిన గ్యార నరసింహ**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అబ్దుల్లాపూర్మెట్ మండలం తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది.రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండలం గౌరెల్లి గ్రామ రెవెన్యూ పరిధిలోగల 238 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని,ఇల్లు లేని నీరు పేద ప్రజలకు అండగా నిలబడాలని తాసిల్దారు కార్యాలయంలో ధర్నా (నిరసన) కార్యక్రమం నిర్వహించడం జరిగింది, అనంతరం తాసిల్దార్ సుదర్శన్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. తహసిల్దార్ వెంటనే స్పందించి 238 సర్వేనెంబర్లో ఉన్నటువంటి ప్రభుత్వ భూమిని మొత్తం సర్వే చేయించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలను మంజూరు చేయడంలో తన వంతు సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు, శుక్రవారం రోజున పేదల గుడిసెలను సందర్శిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వ భూమిలను కబ్జాకు గురి కాకుండా చూస్తానని నిరుపేదలకు న్యాయం చేస్తామని అమీ ఇచ్చారు. గౌరెల్లి గ్రామ ప్రజలు తాసిల్దార్ సుదర్శన్ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్యార నరసింహ, దండుగుల వెంకటయ్య, వల్లపు నరసింహ, దండుగుల వెంకటేష్, సంపంగి వెంకటేష్, సల్లంగుల యాదమ్మ, సంపంగి రత్నమ్మ, సంపంగి ఎల్లమ్మ, ఓర్సు చెన్నమ్మ, సంపంగి చిట్టి, సల్లంగుల సుధా, సంపంగి ఇందిరమ్మ, బొంతల లలిత, దండు గుల సీతమ్మ, దండుగుల ఎంకమ్మ, మక్కల యాదమ్మ, దండుగల నరసింహ, దండుగుల మాసయ్య, తదితరులు పాల్గొన్నారు



## ముత్యాలమ్మగూడెం పాఠశాలలో మాక్ ఎలక్షన్

**మహబూబాబాద్, విశాలభారతి:**
ముత్యాలమ్మగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రజాస్వామ్య విద్యకు నాంది పలికేలా మాక్ ఎలక్షన్ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు ధారావత్ కోటీశ్వరి మేడం ఆదేశానుసారంగా స్కూల్ పీపుల్ లీడర్ (ఎస్పిఎల్), హాస్టల్ పీపుల్ లీడర్ (హెచ్పిఎల్) ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఎస్పిఎల్ కోసం ఐదుగురు, హెచ్పిఎల్ కోసం నలుగురు విద్యార్థులు పోటీలో పాల్గొన్నారు. నామినేషన్ల సమర్పణ నుంచి ఓట్ల లెక్కింపువరకు విద్యార్థులే ప్రతిదీ నిర్వహించడం విశేషం. అభ్యర్థులు నినాదాలు, పోస్టర్లు, చిన్న ర్యాలీలతో ప్రచారం నిర్వహించగా, ఇతర విద్యార్థులు ఓటర్లుగా పాల్గొనడం ద్వారా ఎన్నికల గౌరవం నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ వార్డెన్ జయసుధ, ఉపాధ్యాయులు మొగులయ్య, బద్రు, శరమేష్, రాము, ధనలక్ష్మి, రవీందర్, దేవేందర్, హుస్సేన్ భరత్, తదితరులు ప్రాముఖ్యంగా పాల్గొన్నారు. మాక్ ఎలక్షన్ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావన, ప్రజాస్వామ్య చైతన్యాన్ని పెంచింది. పాఠశాల స్థాయిలోనే ఇటువంటి అనుభవం పిల్లల భవిష్యత్‌కి దిక్సూచి అవుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు.




## ఘనంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం

**తిరుమలగిరి, విశాలభారతి:**
మాదిగ జాతి అస్తిత్వం, ఆత్మగౌరవం తో పాటుఅనేక కుల ఉద్యమాలకు పురుడు పోసిన ఉద్యమమే ఎమ్మార్పీఎస్.నాటీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1994 జులై 7 తేదీన ప్రకాశం జిల్లా ఈదుమూడీ అనే గ్రామంలో ఏర్పడి నేటికి సరిగ్గా 31 సంవత్సరాలు.రాజ్యాంగ పలాలు రిజర్వేషన్లు ఎస్సీ లో ఉన్న అన్ని ఉపకులాలకు సమాన పంపిణీ సామాజిక న్యాయం జరగాలని జనాభా నిష్పత్తి ప్రకారంగా రిజర్వేషన్ల వర్గీకరణ జరగాలని చేసిన పోరాటం విజయం సాధించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం రోజు న తిరుమలగిరి మండల కేంద్రంలోని క్రాస్ రోడ్ లో ఎమ్మార్పీఎస్ తిరుమలగిరి మున్సిపాలిటీ ఇన్చార్జి కందుకూరి మహేష్ మాదిగ మాదిగ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని నిర్దేశించి మహేష్ మాదిగ మాట్లాడుతూ రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన రిజర్వేషన్లు జనాభా నిష్పత్తి ప్రకారం అందాలని, సామాజిక న్యాయమైన ఎస్సీలకు కల్పించిన రిజర్వేషన్లను వర్గీకరించాలని గత 31వ సంవత్సరాలుగా భారతదేశ చరిత్రలోనే ఈ తెలుగు నేల మీద అనేక బలమైన ప్రజా ఉద్యమాలు మిలిటెంట్ పోరాటాల నిర్వహించి, ప్రజలు ప్రజాస్వామిక వాదులు అందరి మద్దతుతో ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కందుకూరి నరసింహ నాయుడు కందుకూరి మల్లయ్య పానగంటి శ్రీనువాస్,ఎర్రబెల్లి వెంకన్న,జేరిపోతుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






### లక్ష్మి ప్రియా కాలనిలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మార్నింగ్ వాక్ లో భాగంగా డివిజన్లోని లక్ష్మి ప్రియా కాలనీ లో డిప్యూటీ కమిషనర్(డీసీ) తిప్పర్తి యాదయ్య తోపాటు శానిటేషన్ డి ఇ నీలిమతో కలిసి పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో ఉన్నటువంటి శానిటేషన్, విద్యుత్ దీపాల సమస్యను అధికారులకు వివరించడం జరిగింది. అదేవిధంగా కాలనీలోని ఓ ఓపెన్ ప్లాట్ లోని గుడిసెలో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి తరచు అగ్రి ప్రమాదాలు జరిగి కాలనీవాసులకు ప్రమాదకరంగా మారుతుందని కాలనీవాసులు వివరించడంతో, డిప్యూటీ కమిషనర్ స్పందించి గుడిసెలో నివాసం ఉంటున్న వారికీ అగ్ని ప్రమాదాల పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలపడంతో పాటు వీలైనంత త్వరగా కాలనివాసుల సమస్యలు కూడా పరిష్కరించే విధంగా తీసుకుంటామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ చంద్రశేఖర్ , జవాన్ రామచంద్ర, శానిటేషన్ సూపర్వైజర్లు నాగేష్, యాదయ్య, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మధు, శ్రీధర్ గౌడ్, ఉపేందర్ గౌడ్, పరుషరాములు, మురళి, అచ్చి రెడ్డి, వెంకటేష్, శ్రీనువాసు రెడ్డి, నిరంజన్, నరేష్, జలందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శేఖర్, వివిధ కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.



### కాలనీవాసుల సమస్యల పరిష్కారం కొరకు చర్యలు తీసుకుంటాం

**కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని లక్ష్మి ప్రియ కాలనీవాసుల విజ్ఞప్తి మెరకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీలో పూర్తిస్థాయిలో భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం లేకపోవడంతో మురుగు నీరు రోడ్లపై ప్రవహిస్తున్న దుర్వాసనతో కాలనీవాసులు అనారోగ్య బారిన పడే ప్రమాదం ఏర్పడుతుందని కార్పొరేటర్ కి వివరించడంతో వారు వెంటనే సంబంధిత జలమండలి సూపెర్వైసోర్ బాలుతో లక్ష్మి ప్రియ కాలనీలో నూతన భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ సదుపాయం కొరకు ఎస్టిమేషన్స్ రూపొందించాలని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు మధు, శ్రీధర్ గౌడ్, ఉపేందర్ గౌడ్, పరుషరాములు, మురళి, అచ్చి రెడ్డి, వెంకటేష్, శ్రీనువాసు రెడ్డి, నిరంజన్, నరేష్, జలందర్ రెడ్డి, మధుకర్ రెడ్డి, శేఖర్, కాలనివాసులు తదితరులు పాల్గొన్నారు.



### భూగర్భ డ్రైనేజ్ పనులను పరిశీలించిన కార్పొరేటర్ కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ డివిజన్లోని రామక్రిష్ణ నగర్ లో జరుగుతున్న నూతన భూగర్భ డ్రైనేజ్ పనులను స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కాలనీవాసులతో పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజ్ పైప్ లైన్ నిర్మాణంలో తాగు జాగ్రత్తలు తీసుకోవాలని, రాభోవు కాలంలో కాలనీవాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సారి చూసుకుంటూ నిర్మాణం చేపట్టాలని సంబంధిత సిబ్బందికి వారు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నాయకులు బొంగు రఘుతో పాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



### పోచమ్మ ఆలయ విస్తర పనులకు సహకరించిన డిప్యూటీ ఫ్లోర్ లీడర్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ (వీరన్న గుట్ట) శ్రీ శిరిడి సాయి నగర్ కాలనీ లో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు ముందుగా వస్తున్న బోనాల పండుగ దృశ్య కాలనీ వాసులకు, వివిధ కాలనీ నుండి అధిక సంఖ్యలో వస్తున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు గుడి ఆవరణ విస్తరణ అభివృద్ధి పనులకు జీ హెచ్ యం సి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డిని తమవంతు సహాయ సహకారాలు అందించాలని తమ విజ్ఞప్తి మేరకు ఆలయాన్ని ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించాలని కోరడంతో, వెంటనే కార్పొరేటర్ అక్కడికి వెళ్లి ఆలయ ప్రాంతాన్ని పర్యవేక్షించి, చేస్తున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకొని తన వంతు సహాయంగా ఆలయ అభివృద్ధి నిర్మాణానికి ఉపయోగించే (ఐరన్ రాడ్) సీకులను ఇప్పిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.
అదేవిధంగా ఆలయ కమిటీ నిర్వాహకులు,కాలనీ సంక్షేమ సంఘ సభ్యులు కార్పొరేటర్ తో టెంకాయ కొట్టించి పనులు ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కే.నరసింహ యాదవ్, పాలెం శ్రీను,వనం నరేష్,నాగార్జునపు సంతోష్ కుమార్,కేకేఎల్ గౌడ్,రమేష్ చారి,ఎల్లస్వామి,సర్వేశ్,బాలాజీ నాయుడు,రామకృష్ణ,అంబటి వెంకటేష్, జయతేజ,రాజు, సత్తయ్య,హరి,నందు మరయు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
మంగళవారం
08.07.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com
vishalabharathi Telugu Daily



## సీఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు

**కూకట్ పల్లి, విశాలభారతి:** కూకట్పల్లి పోలీస్ స్టేషన్ కి సీఐగా ఇటీవల నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కే. సుబ్బారావును మూసాపేటకు చెందిన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చున్నా పాషాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చున్నా పాషా మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సిఐని కోరారు. అనంతరం నూతనంగా వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ జి. గిరీష్ కుమార్ ను కూడా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి. అన్వర్ ఎండి. కాజా పాషా, ఫిరోజ్, రామకృష్ణ, అభిమన్యు, ఎండి. షేరు, దేవేందర్, సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



# మొక్కజొన్న పంట నష్టపరిహార చెక్కుల పంపిణీ

- నకిలీ విత్తనాలు అమ్మే కంపెనీల పై చర్యలు తప్పవు మంత్రి తుమ్మల నాగేశ్వరావు
- ములుగు కలెక్టర్ ను సన్మానించిన రాష్ట్ర మంత్రులు



**వాజేడు, విశాలభారతి:** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో మొక్కజొన్న విత్తన ఉత్పత్తి నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ అభివృద్ధి శాఖ మరియు గిరిజన శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన 946 మంది మొక్కజొన్న రైతులకు నష్టపరిహార చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. రైతులను ఉద్దేశించి మంత్రి సీతక్క మాట్లాడుతూ.. రైతులు అమాయకంగా ఏ కంపెనీ పడితే ఆ కంపెనీలో విత్తనాలు తీసుకోవద్దని ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన నాణ్యత మైన విత్తనాలను మాత్రమే తీసుకోవాలని, రైతుకు తెలియని యెడల సంబంధిత మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలి, నకిలీ విత్తనాల కంపెనీల మాటలు నమ్మి రైతులు జీవితాలను కోల్పోవద్దని మంత్రి సీతక్క రైతులకు తెలియజేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ రైతులకు ఎటువంటి నకిలీ కల్తీ విత్తనాలు పంపిణీ చేసే కంపెనీలపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని, దేశానికి రాష్ట్రానికి అన్నం పెట్టే రైతన్నకు నాణ్యత మైన విత్తనాలు అందించి రైతును రాజులా చూడటమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం అని ఆయన అన్నారు. రాష్ట్ర మంత్రుల చేత నష్టపోయిన రైతులకు నష్టపరిహార చెక్కులు పంపిణీ చేయడంతో మొక్కజొన్న పంట వేసిన రైతులు ప్రజా ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు న్యాయం జరిగిందంటూ రైతులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, మండల స్పెషల్ ఆఫీసర్ సర్దార్ సింగ్, వాజేడు తాసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ అంజయ్య, ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్, నాగారం మాజీ సర్పంచ్ తల్లాడి ఆదినారాయణ, జడ్పిటిసి పుష్పలత కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలీస్ శాఖ మరియు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తాళం

- 40 నెలలుగా అద్దె చెల్లించని ప్రభుత్వం
- అద్దె విషయంపై డిస్ట్రిక్ట్ రిజిస్టర్‌కు పలుమార్లు ఫిర్యాదు
- సబ్ రిజిస్టర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో కార్యాలయానికి తాళం వేసిన బిల్డింగ్ ఓనర్



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** ప్రభుత్వ అధికారులకు ఓ సామాన్యుడు షాక్ ఇచ్చిన ఘటన రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలో సోమవారం ఉదయం చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే.... అబ్దుల్లాపూర్మెట్ గ్రామానికి చెందిన రాజు అనే వ్యక్తి తన ఇంటిని సబ్ రిజిస్టర్ కార్యాలయానికి అద్దెకు ఇవ్వడం జరిగింది. అయితే 2022 నుంచి ఇప్పటివరకు గత 40నెలల నుంచి ఆఫీసుకు సంబంధించిన అద్దెను అధికారులు చెల్లించడం లేదు, ఈ విషయంలో రాజు తనకు రావలసిన అధ్యెను ఇప్పించాలంటూ పలుమార్లు మొరపెట్టుకున్న ఉన్నతాధికారులు కూడా పెడచెవిన పెట్టడంతో వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో సోమవారం ఉదయం రాజు కార్యాలయంలోకి ఎవరు వెళ్లకుండా సబ్ రిజిస్టర్ కార్యాలయానికి తాళం వేశాడు అదే చెల్లించే అంతవరకు తాళం తీసేది లేదని రాజు చెప్పడం జరిగింది మూడున్నర ఎల్ల బకాయిలను వెంటనే చెల్లించాలని భీష్మించి కూర్చున్నాడు అయితే సబ రిజిస్టర్ ఆఫీసు కు తాళం వేయడంతో ఆయా రిజిస్ట్రేషన్ల కొరకు సోమవారం స్లాట్ బుక్ చేసుకున్న జనం ఆఫీసు బయటే నిలబడి పది కాపులు కాస్తున్నారు అయినా కార్యాలయానికి ఇల్లు తీసుకొని అధ్య చెల్లించకపోవడం ఏంటని అధికారులపై పలువురు మండిపడ్డారు.

## డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

- కాలువలో మురుగును తొలగించి, బ్లీచింగ్ చేయించాలి
- శిథిలావస్థలో ఉన్న ఇండ్లకు నోటీసులు ఇవ్వాలి
- సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా



**మణుగూరు, విశాలభారతి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే అతిపెద్ద గ్రామపంచాయతీ సమితి సింగారం లో డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని, డ్రైనేజీలో పేరుకుపోయిన మురుగును తొలగించాలని, వెంటనే బ్లీచింగ్ చేయించి ప్రజలను విష జ్వరాల నుండి ప్రాణాలు కాపాడాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం సమితిసింగారం పంచాయతీ పరిధిలోని సిపిఎం మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కామ్రేడ్ వెన్నమల్ల జార్జి స్తూపం నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు సీనియర్ నాయకులు కొడిశాల రాములు మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్టల నాగమణి మాట్లాడుతూ సమితి సింగారం పంచాయతీ మురికి కూపంగా మారిందన్నారు, పంచాయతీలో ఖాళీ ఇళ్ల స్థలాలు, శిథిలావస్థలో ఉన్న ఇండ్లు లో పందులకు, దోమలకు ఆవాసాలుగా మారాయన్నారు, డెంగ్యూ మలేరియా దోమలు పెరిగిపోయాయి అని, ప్రజలు విష జ్వరాల బారినపడి ఆరోగ్య, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పంచాయతీలో సిసి రోడ్లను కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శివర్గ సభ్యులు దామల్ల వెంకన్న, నాయకులు దొడ్డి నిర్మల, ఆలవాల కమలమ్మ, వెన్నమల్ల విజయ, పద్మ, ముత్యాలు, గుర్రం నరసయ్య, యాటల ఎల్లయ్య, కుంభ బాబు, నైనారపు నాగేశ్వరరావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ అదుపు తప్పి వ్యక్తి మృతి, ఒక్కరి గాయాలు



- సంఘటన స్థలని పరిశీలించిన ఎసిపి వెంకట్ రెడ్డి
- రోడ్డు పై బైఠాయించి ఆందోళన చేసి ప్రజలు

**కీసర, విశాలభారతి:** నాగారం మున్సిపాలిటీ సత్యనారాయణ కాలనీ జూడియో ముందు సోమవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం నారపల్లి కి చెందిన షేక్ బాసిత్ (37), స్నేహితుడు స్వామి (32)తో కలిసి నారపల్లి నుంచి పనుల నిమిత్తం నాగారం వెళ్లే రహదారిలో వెళ్తున్న సమయంలో సత్యనారాయణ కాలనీ వద్ద కు రాగానే స్కూటీ వాహనం అదుపు తప్పి కింద పడ్డారు. వెనుక నుంచి వస్తున్న లారీ ముందు టైర్ ఎక్కడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా మరొక్కరు స్వామికి స్వల్ప గాయాలయ్యాయి. నాగారం నుంచి యంనంపేట వరకు రోడ్డు విస్తరణ పనులు జరగడమే ఈ ప్రమాదానికి కరణం అంటూ మృతి బంధువులు ఆరోపించారు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే వ్యక్తి మృతి చెందాడని నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి తోపాటు స్థానిక కాలనీ వాసులు మృతినీ బంధువులు రోడ్డుపై బైటాయించి నిరసన చేపట్టారు. ఉన్నతధికారులు వచ్చే వరకు నిరసన కొనసాగిస్తామని వాహనాలను కదలనివ్వకుండా రోడ్డుపై నిరసన చేపట్టారు. విషయం తెలుసుకున్న కుషాయిగూడ ఎసిపి వెంకట్ రెడ్డి, కీసర సి ఐ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే కిలమీటర్ మేరకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. అనంతరంనిరసనకారులను సర్దిచెప్పి ట్రాఫిక్ క్లియర్ చేసిన పోలీసులు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కి తరలించారు.

## వెహికల్ చెకింగ్‌లో దొరికిన గాంజా బాబులు

3 కిలోల గాంజాను సీజ్ చేసి, ఇద్దరిని రిమాండ్‌కు తరలించిన కుషాయిగూడ పోలీసులు



**కుషాయిగూడ, విశాలభారతి:** స్కూటీలో తరలిస్తున్న 3 కిలోల గాంజాను సీజ్ చేసి, ఇద్దరిని రిమాండ్ కు తరలించారు కుషాయిగూడ పోలీసులు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. కాప్రా, నేతాజీ నగర్ చౌరస్తాలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో పోలీసులు వెహికల్ చెకింగ్ నిర్వహించారు. అదే సమయంలో ఓ స్కూటీపై వస్తున్న ఇద్దరు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. వెంటనే వారిని వెంబడించిన పోలీసులు అదుపులోకి తీసుకుని చెక్ చేయడంతో స్కూటీలో ఉన్న 3 కేజీల గాంజాను గుర్తించారు. దానితో వెంటనే వారిని విచారించగా జవహర్ నగర్ పీఎస్ పరిధిలోని బీజేఆర్ నగర్, మల్లికార్జున నగర్కు చెందిన ఎలక్ట్రీషన్ వర్క్ చేసే ఒంటెద్దు దానమయ్య (25), నేతాజీ నగర్ కి చెందిన డ్రైవర్ వర్క్ చేసే తోడేటి ప్రవీణ్ (25) లను అదుపులోకి తీసుకుని సోమవారం రిమాండ్ కి తరలించామని, వారిద్దరు ఈ గాంజాను ఎక్కడినుండి తీసుకువచ్చారు, ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నామని ఇన్స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్.ఐ బి. శ్రీనివాస్ లు తెలిపారు.

## ఫిష్ వెంకట్‌ను పరామర్శించిన గబ్బర్ సింగ్ గ్యాంగ్

**మేడిపల్లి, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గత కొన్ని రోజులుగా ఆర్ బి ఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సినిమా ఆర్టిస్టు కామెడియన్ ఫిష్ వెంకట్ ను పరామర్శించిన గబ్బర్ సింగ్ కామెడియన్ గ్యాంగ్ అతని ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఫిష్ వెంకట్ కు ధైర్యం చెప్పారు అనంతరం సినిమా హీరో విశ్వక్సేన బాబు ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయల చెక్కును వాళ్ల ఫ్యామిలీ మెంబర్లకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆపదలో ఉన్నాడు అని తెలవగానే సహాయం అందించిన విశ్వక్సేన హీరోకి కృతజ్ఞతలు తెలిపారు. ఫిష్ వెంకట్ అన్న త్వరగా కోలుకోవాలని మళ్లీ సినిమా ఫీల్డ్ లో మాతోపాటు నటించి మంచి పేరు సంపాదించాలని ఆ దేవుని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గబ్బర్ సింగ్ రమేష్, గబ్బర్ సింగ్ సాయి, గబ్బర్ సింగ్ రామ్ సన్ రాజ్, ప్రవీణ్, నాగేష్, కందికంటి అమర్, పిఎస్పికే సాయి, ఓగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపిటిసి గెలుపుకై ఉమ్మడీగా కార్యకర్తలందరూ పనిచేయాలి

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం, కడవేండి గ్రామ ఎంపీటీసీ గెలుపుకై కృషి చేసేందుకు బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రాం రెడ్డి, కడవేండి ఎంపీటీసీ ఇంచార్జ్ బస్వ మల్లేశం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసలను ప్రజలలో చర్చించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న మహిళా భృతి 2500 ఎందుకు ఇస్తలేదని, కాంగ్రెస్ ఇస్తానన్న 4000 వృద్ధాప్య పెన్షన్ ఎందుకు ఇస్తాలేదని, కాంగ్రెస్ ఇస్తానన్న 3000 నిరుద్యోగుల బృతి ఎందుకు ఇస్తలేదని, ప్రతి ఆడబిడ్డకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తా అన్నారు ఎందుకు ఇస్తలేదని, కళ్యాణ లక్ష్మిలో తులం బంగారం ఎందుకు ఇస్తలేరని, దళిత బంధు 10 లక్షలు కాదు 12 లక్షలు ఇస్తాం అన్న సన్నాసులు ఎందుకు ఇస్తలేరని, రైతు భరోసా 16000 ఇస్తాం అని చెప్పి 12000 ఇస్తున్న అసమర్థ కాంగ్రెస్ మీద చర్చ జరగాలని, కౌలు రైతుకి కూడా రైతు భరోసా ఇస్తాం అని ఎందుకు ఇయ్యలేదని, ఒక్క సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగుల భర్తీ చేస్తా అని ఎందుకు చేయలేదని, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఎందుకు నోటిఫికేషన్ ఇవ్వవడంలేదని, డిఎ లు పీఆర్సీ అన్ని ఇస్తాం అని ఎందుకు మోసం చేసింర్రని, ఆటో అన్నలకి ఇస్తానన్న 10,000 ఎందుకు ఇయ్యలేదని, నియోజకవర్గంలో తన ఎంఎల్ఏ జీతం అభివృద్ధి కోసం ఖర్చు పెడుతా అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎక్కడ తన జీతం ఖర్చు చేశారో చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల ఇంచార్జ్ గాంధీనాయక్, కడవేండి ఎంపిటిసి పరిధి ఇంచార్జ్ బస్వ మల్లేశం, మాజీ ఎంపిపి కొల్లూరు సోమయ్య, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, జోగు సోమనర్సయ్య, రాంసింగ్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారం కొరకు కృషి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి, విశాలభారతి:** అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలతో పాటు డివిజన్ లోని బిజెపి సంస్థాగత విషయాలపై బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు పులిగోళ్ళ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ లోని కాలనీ అధ్యక్షులు బస్తీ కమిటీ అధ్యక్షులు రోడ్లు డ్రైనేజీల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, నూతన కమిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని కొత్త బోర్వెల్ వేయించి నీటి సమస్య తీర్చి స్మశాన వాటికల అభివృద్ధి చేయాలని పలు సమస్యలను వడ్డేపల్లి రాజేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం యొక్క వైఫల్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాటిని స్థానిక ఎంపీ. ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలని, బీజేపీ పార్టీ ఇచ్చే ప్రతి పిలుపుకు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు విజయ్, డివిజన్ నాయకులు వెంకటరామిరెడ్డి, మోహన్ గౌడ్, శర్మ, శ్రావణ్, అంకిత్ సింగ్ స్థానిక ప్రజలు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మందకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

**సికింద్రాబాద్, విశాలభారతి:** పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పార్సిగుట్ట లోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పలువురు పాల్గొని మందకృష్ణ మాదిగకు శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ మేకల కీర్తిహర్షకిరణ్ ఆయనను కలిసి గజ మాల తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకులు హన్మంతు ముదిరాజ్, రాజకుమార్ నేత , భిక్షపతి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



## డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

**నాచారం, విశాలభారతి:** 52 లక్షల రూపాయల వ్యయంతో శ్రీ రాఘవేంద్ర నగర్ లోని నాలుగు వీధుల్లో మరియు రాజీవ్ నగర్ లో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శ్రీమతి శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర నగర్ లో నెలకొన్న మంచినీటి సమస్యను కూడా తొందరలోనే పరిష్కరిస్తామని తదనంతరం సిమెంటు రోడ్లు కూడా వేయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది. చాలాకాలంగా ఉన్న భూగర్భ డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి మరియు కార్పోరేటర్ కు స్థానిక బస్తివాసులు కృతజ్ఞతలు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ సిరాజ్ మరియు బారాస నాయకులు కార్యకర్తలు శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీవాసులు మరియు రాజీవ్ నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.